# చేపట్టిన స్వరాజ్యం!

టి.వి. రత్నవల్లి



అందరు మొగపిల్లల్నీ అడిగినట్లే నన్నూ అడిగారు పెళ్ళి చేసుకోమని. అడిగినందుకు కూడా నేను అనను. వాళ్ళు అడగవలసిందే. మేము ఔననవలసిందే. అంతవరకు సవ్యంగానే ఉంది. వచ్చిన చిక్కల్లా ఏమిటంటే, ఓ అరడజను మంది ఆడపిల్లల్ని చూపించి, వాళ్ళు ఔనన్న అమ్మాయినే అంటగట్టేసి, ఏదో పెద్ద స్వతంత్రమంతా మా కిచ్చేసినట్లు ఆనందిస్తారు. నాకు కూడా అంతే అయింది. ఇద్దరు అమ్మాయిల్ని వాళ్ళే ఎంచేసి..."అబ్బాయీ! నీ యిష్టంరా" అన్నారు. ఏదో పె...ద్ద స్వతంత్రమంతా నా కిచ్చేసినట్లు విఱ్ఱ వీగుతూ.

ఆ యిద్దరమ్మాయిల్లోను పెద్ద మామయ్య చివరిసంతానం స్వరాజ్యం. చిన్న మామయ్య ప్రథమ సంతానం సరోజిని. వీళ్ళన్నమాట నా స్వయంవరానికి రాకుమార్తెలు. వీళ్ళు అసలు పుట్టడమే నాకు "భార్య" గా పుట్టారు. ఎందుకంటే నేను వాళ్ళిద్దరిమధ్యా ఒక్కగానొక్క మేనత్త కొడుకుని గాబట్టి. వాళ్ళిద్దరిలో ఏ ఒక్కర్నో చేసుకోవడం నా జన్మహక్కు అయి కూర్చుంది. పెళ్ళి చేసుకునే నా అభిరుచులు, అభిప్రాయాలూ ఏమీ అక్కర లేదు. అక్కడ పెళ్లి చేయించుకునే ఆడపిల్లల అనుమతులు అంతకన్నా అవసరమే లేదు. ఇది బ్రహ్మ లిఖితం. ఈ శిలా శాసనాన్ని ఉల్లంఘించే అధికారం నాకు లేదు.

దీని కంతటికీ అసలు కారణ మేమిటంటే మొదటినుంచీ మా కుటుంబాలకు మధ్యనున్న సంబంధ బాంధవ్యాలు అలాంటివి. అమ్మ శ్రీమంతుల ఆడబిడ్డ. ఇద్దరన్నదమ్ములకొక ముద్దు చెల్లెలు. వీటన్నింటికన్నా అతి ముఖ్య కారణమేమిటంటె అమ్మ నన్ను ఆరో నెలలోనే...తాతగారి కుటుంబాని కంకితం చేసేసి...తనదారి చూసుకుంది. పైగా నాకు తండ్రివైపు నుంచికూడా తగినంత ఆదరణ దక్షత లేకపోవడంవల్ల నేనా కుటుంబానికి పూర్తిగా దత్తమైపోయాను.

వాళ్ళు వాళ్ళ అమ్మాయిల్ని నా కాళ్ళ ముందు పడెయ్యడానికిగల అతి రహస్యమైన ముఖ్య విషయం ఏమిటంటే, [మనలో మన మాట...నన్ను నేనే తన్నుకుంటున్నానను కోకపోతే చెబుతున్నాను.]...నా అందం, నా పర్సనాలిటీ అటుంచి, ఎమ్. ఏ. ఫస్టు క్లాసులో ప్యాసై, రిసెర్చి చేసి పి. హెచ్. డి. బిరుదంపొంది, ఐ. ఏ. యస్. లో ఆరితేరి, ఫస్టు గ్రేడ్ ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుగా ఉన్నానంటే, ఏ పిల్లల తండ్రి మాత్రం తన్నుకుపోవాలనుకోడూ! అందులోనూ తాతయ్యగారు ధర్మరాజులా బతికి ఉండడం, నేను కాదనడమూనా! పోనీ కొన్నాళ్లయినా ఊపిరి తీసుకుందామనుకుంటే, మళ్ళీ ఆ ఊరికె బదిలీ అవడంతో, నేను మరీ బోనులోనే చిక్కుకోవలసి వచ్చింది. ఒకటికాదు, రెండు బోనులు! ప్రతి ఆదివారం నాకు మామయ్యల ఇళ్లల్లో సంకెళ్లు పడేవి. ఒక ఆదివారం పెద్ద మామయ్యగారింటికెడితే, యింకో వారం చిన్న వారింటికి—ఆరు నూరైనా వెళ్ళి తీరాల్సిందే! ఇలా వారాలుకూడా పడి రాయి నాకు వాళ్ళ యిళ్లల్లో.

పెద్దత్తింటే నాకు పంచప్రాణాలు లేచి వస్తాయి. ప్రతివారం తలంటిపోసి, పెరుగన్నం పెడుతుంది పిండివంటలతో సహా. ఆ యింట్లో ఎక్కడా నాకు అరమరిక లేకపోవడంవల్ల అక్కడ నా స్వరాజ్యం.... జన్మహక్కులా స్థిరపడి పోయింది. పిల్లలందరూ చుటూ చేరి...ఒకడు కాళ్లు పట్టుకుంటే మరొకడు జుట్టు పట్టుకునేవాడు. కానీ నా కళ్లు స్వరాజ్యాన్నే శోధించేవి. స్వరాజ్యం నలుగురు పిల్లలతోటి బడబడలాడుతూ నేను రాగానే అక్కడికి వచ్చిపడదు.

"స్వరాజ్యం! మీ ఆయనొచ్చాడే! కాఫీ తేవేమే?" అని అత్త పిలిచేదాకా రాదు. అప్పుడు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ అమృతహాసాలతో అందిస్తుంది కాఫీ. దాంతోగానీ 'కోరమ్' పూర్తికాదు. ఇంక అక్కడినుంచి ప్రారంభమవుతుంది మాపార్లమెంటు.

"పరీక్షలు బాగా రాశావా స్వరాజ్యం" అంటాను పలకరించడానికని.

"బాగానే రాశాను...కానీ..."

"కానీ ఏమిటి...అర్ధణా..."

"ఆ ఎకనమిక్సే...భయంగా ఉంది..."

"నన్నడగలేకపోయావా?"

"ఔనౌను. మీ రెక్కడ నాయనా! మీ దర్శనమే దుర్లభమయిపోతూంటే? ఆ సరోజ నిన్ను కొంగుకి కట్టేసుకుంటూంటే..." అనేది పెద్దత్త వెంటనే.

నాకు వెంటనే వెఱ్ఱికోపం వచ్చేసుంది.

"ఏమిటత్తా అది. నువ్వు కూడా చిన్నత్తలాగే నేర్చుకుంటున్నావా?" అనేవాణ్ణి, పెద్దత్త గాబట్టి అంతటితో క్షమించి.

"పోనిస్తురూ. మీ రెండు కలా పోట్లాడుకుంటారు. ఇంకా యిది క్వార్టర్లీయేగా... ప్యాసు ఎలాగయినా అవుతాను గానీ క్లాసు రాదేమోననే భయం," అంటుంది.

తల్లిలాగే స్వరాజ్యం కూడా నెమ్మదస్తురాలు. ఆత్మీయత గూడుకట్టుకుని ఉంటుంది వాళ్ళయిద్దరి హృదయాల్లో. అత్తయ్య డూప్లికేట్ స్వరాజ్యం. పుణికి పుచ్చుకుంది మాతృమూర్తిని. స్వరాజ్యానికి నా మీద అంతులేని అభిమానం. కానీ ఎప్పుడు నోరారా 'బావా' అనికూడా పిలవదు. సిగ్గుతెరలచాటునుంచి ఆ కళ్ళు మాత్రం మెరుస్తాయి. అంతే ఆ వెలుగులో రాజ్యం హృదయం నిష్కల్మషంగా ప్రతిబింబిస్తుంది.

చిన్నత్త, సరోజ సరిగ్గా వీళ్ళకి వ్యతిరేకం. వాళ్లు భూమికి ఆరడుగుల ఎత్తునే ఉంటారు ఎప్పుడూ. చిన్నత్త నోట్లోంచి ఊడిపడింది సరోజ. చాలా కొంటెపిల్ల. నేను గుమ్మంలో అడుగుపెట్టగానే "ఇల్లు కనిపించిందోయ్, యిన్నాళ్ళకయినా?" అని దెబ్బతీయకుండా ఉండనే ఉండదు చిన్నత్త.

"ఓహోహో! బావగారా! బహుకాల దర్శనం. దారితప్పినట్లున్నారే" అందుకునేది

జ.

"పన్నెండు టార్చిలైట్లలా నువ్వు నిలబడి చూపిస్తూంటే నేనా?" అనే వాణ్ణి గా నేను కూడా.

అది నీకు దారిచూపిస్తే, నువ్వు రాజ్యా చూపిస్తున్నావు. స్వరాజ్యానికి 'క్లాసు' ందని అనుకుంటున్నారుటగా వాళ్లి లెక్చరర్ను" అనేది ఉక్రోషమంతా గక్కుతూ.

చదివితే ఎవరికైనా వస్తుంది!"

రాత్రింబగళ్లు నువ్వు నూరిపోస్తూంటే చేస్తుంది?" అనేది సరోజ.

టీ, ఏం మనుష్యులు' అనిపించేది. _డి కడితే నూటీ పోటీ మాటలు; కడితో నే దప్పళ్ళు. ఇద్దరి ధ్యేయమూ సొంతం చేసుకోవాలనే. కానీ వాళ్లి పలో నే పొందుల్లేవు. మధ్యన నలిగి పేవాణ్ణి నేను.

బావా! మా పరీక్షు లెలాగూ అయి మాయిగా. ఏదైనా పిక్చర్ కి వెడదాం. బావా," అనేది గోముగా చిలిపితన తా ఉటిపడుతూ.

'అదేమిటీ! పెళ్లి కాకుండానే చెట్టా లేసుకొని సినిమాలకి షికార్లకీనా? గిగినదానవు, యింక కొన్నాళ్లాగ ?" అనేది అత్త నా భావాల్ని గమని తు. నేను మాత్రం నిమ్మకి నీరుపోసినట్లు

గా ఉండేవాణ్ణి, డాపట్టుదొరకడం పం లేక. "మనం నింపాలి గానీ, చేయించ కూడ గా! అయినా నిన్న మొన్న ప్రవే చాడు ఉద్యో లో. పదండ్రా కి," అనేవాడు యిల్య వెనకనుంచి కిష్కారు మన అందరం తియా వాళ్ళం.

మయ్యల విషయం వుంచి అత్తయ్యల

లో ప్రత్యేకత చాలావుంది. పెటి పోషించి చదువు చెప్పించిన దంతా .తాతయ్య స్వార్థంతో నే. ముక్కు తుడిచి, మూతి కడిగి చాకిరీచేసింది పెద్దత కానీ నామీద సర్వహక్కులూ మాచిన్నత్తవి. తనే పెట్టి పోషించావన్న గర్వంఆవిడ ప్రతిమాటలోనూ, ప్రతి పనిలోనూ ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. నేనొక ఆఫీసరు నవడానికి కారణం తామేనని, అదంతా సరోజ అదృష్ట మేనని ఆవిడ అభిప్రాయం. అందు చేత నేను వాళ్ళకి ఆజన్మాంతం దాసాను దాసుండనయి, పరమ భక్తుండనయి వారి చెప్పుచేతల్లో ఉండాలని ఆవిడ గారి ఉద్దేశం. "మనం పిలనివ్వడ మేచాలు. శిరసా వహించక ఏంచేస్తాడు ?" అది ఆవిడ దృఢ నమ్మకం. "అత్తా, నీ కూతురి నివ్వాలే



# ★ చేపట్టిన స్వరాజ్యం

గానీ... నెత్తిన పెట్టుకొని ఊరేగనూ? నాకు అంత అదృష్టం పట్టాలిగదా" అని నాచేత నానోట అనిపించాలని పాపం ఆవిడ శతవిధాల ప్రయత్నించేది, ఈ కొరకరాని కొయ్యని పట్టుకొని. మా అత్తినిమాస్తే ఆ అమాయకత్వానికి జాలేసేది ఒక్కొక్కప్పుడు. ఉత్త ఉబ్బులరాయుడు. 'నీ అంతది, నీ కూతురులాంటిది ఈ జగత్తులోనే కాదు, ముల్లోకాల్లోనూ పుట్టలేదు. పుటదు, పుట్టబోదు' అంటే చాలు, ఆకాశాన్నందుకుంటుంది. "ఇదేమిటోయ్ అల్లుడా! అందరు వాళ్లవాళ్ల అమ్మాయిలకి పదేసి వేలు కట్నాలు పోసి పెళ్లిచేస్తామన్నా పెళ్లికొడుకులు నీలుగుతున్నారు. మా సరోజకిచూడు, కట్నం లేకుండానే మా పిల్లని సే చాలని వెతుక్కుంటూ కాళ్ళముందుకొచ్చారు" అంది అతిశయంగా కళ్లు గిరగిరా తిప్పుతూ. ఆవిడ గర్వమంతా కళ్లల్లో కేంద్రీకరించుకొని అందరిమీద దాని తాలూకు కిరణాల్ని ప్రజ్వరిల జేస్తూ ఉంటుంది. ఇంక కొన్నాళ్ళుపోతే "వెయ్యి ముడి" అని మంగళసూత్రం తెచ్చి బెదిరించేలా ఉంది. ఎలాంటి ఆపదలు నెత్తినపడనున్నాయో మరి, అటువెపుచూస్తే పెద్దత్త ఆశలన్నీ నామీద పెట్టుకుంది.

ఇంతకీ స్వరాజ్యం, సరోజ ఇద్దరూ నేనంటే పడిఛస్తారు. నన్ను ప్రేమపాశంతో కట్టెయ్యాలని చూస్తున్నారు. నా హృదయాన్ని ఆక్రమించుకుందామని పందాలు వేసుకుంటున్నారు. ఎవరిని స్వీకరించాలో ఎవరిని నిరాకరించాలో తెలియడం లేదు. ముందుకొస్తే నుయ్యి, వెనక్కొస్తే గొయ్యలాఉంది నాపని. నాకిద్దరూ రెండు కళ్ళూను. అందానికిద్దరూ అప్సరసలే. స్వరాజ్యానివి సొగసైన సోగకళ్లు, నిదానమైన జాలిచూపులు, కోలగా అమాయకమైన మొహం, లోతైనహృదయం, నిమ్మపండులాంటి రంగులో, పల్చగా, పొడుగ్గా, ఒంపులుతిరిగే శరీరం, జెర్రిగొడ్డులా పొడుగా వ్రేళ్ళాడేజడ, పెదిమల్లోనుంచి ప్రేమ ఉట్టిపడుతూ నిరాడంబర స్వభావంగల విగ్రహం. సరోజకూడా ఏం తక్కువ తినలేదు. తల్లిలాగే జబ్బపుష్టిగలపిల్ల. ఆ అల్లరికళ్ళ చిలిపిచేష్టలు చిదిమితే పాలుగారే ఆ గులాబి చెక్కిళ్లు ఎప్పుడూ నా హృదయంలో నాట్యం చేస్తునే ఉంటుంది. స్వరాజ్యం ఒక్క నిమిషంలో నా హృదయాన్ని తన్మయపరిచేస్తుంది. సరోజ తన కాలిగజ్జెలతో గుబగుబలాడిస్తుంది. స్వరాజ్యం ఎకనమిక్సు బి. ఎ. అయితే సరోజ లెక్కల బి. ఎ. అంతా లెక్కల ప్రకారం నడిచేమనిషి.

తాతగారు కూడా నాతో ఒకసారి "ఏరా! వీలైనంత త్వరలో నీ పెళ్ళికూడా చూడాలని ఆశగాఉంది. స్వరాజ్యనో, సరోజనో నీయిష్టం వచ్చినవాళ్ళని చేసేసుకో. లేపు వేసవికాలం సెలవుల్లో ముహూర్తాలున్నాయట. ఈలోపుగా బాగా ఆలోచించుకో" అని గట్టిగా వార్నింగు కూడా యిచ్చేశారు నాంది వచనంగా. దాంతో అందరు రంగంమీదికి దూకి తొందరపడడం ప్రారంభించారు. ప్రతివాళ్ళూ హెచ్చరించేవాళ్ళేగాని నా హృదయవేదన గ్రహించే వారేరీ? స్వరాజ్యం స్వరాజ్యం వెనకాల సరోజ తెర మీద బొమ్మల్లా వచ్చి మరులు గొలుపుతున్నారు. ఎవరిని పోషడం ఎవరిని కాదనడం? ఎవరిని జేకొట్టడం? ఎవరిని జోకొట్టడం, ఎవరిని పొందడం? ఎవరిని పోగొట్టుకోవడం?

రోజులు గడుస్తున్నకొద్దీ నా పెళ్ళిసమస్య తీవ్రరూపం దాల్చింది. మా పెదత్తకీ, చిన్నత్తకీ బాహాటంగానే పోటీలు, దాంతో చిన చిన్న పేచీలు ప్రారంభమయ్యాయి.

పెద్దత్త ప్రత్యేకంగా పనికట్టుకొని తాతయ్యగారూరెళ్ళింది ఒకసారి. పెళ్ళిసంగతి మనసులో పెట్టుకొని, నాతోసహా. "ఏమండీ! స్వరాజ్యం చదువుకూడా పూర్తి అయిందికదా! పెళ్ళికూడా చేసేస్తే...!" అంది త్రూది ప్రోపర్ చానల్ ఈ దరఖాస్తు దాఖలు చేసూను. పెద్దత్త పైకి అలా కనిపించినా, చాలా తెలివైంది.

"నన్నేం అడుగుతారు. ఎదురుగా అద్దం ఉంది, ముఖం ఉంది. వాణ్నే అడగండి"! అన్నాడు తాతయ్య సమయస్ఫూర్తిగా నన్ను కదపడానికి అవకాశం చిక్కినందుకు సంతోషిస్తూ. మామగారి అనుజ్ఞతో అత్త నన్ను వెంటనే ముటడించింది.

"ఏమోయ్, అల్లుడా! మా స్వరాజ్యాన్ని చేపట్టడానికేమైనా అభ్యంతరమా?" అని అడిగేసింది పుట్టెడాశతో. నాకేం జవాబు చెప్పాలో తెలియలేదు. నవ్వుకుంటూ తల వంచుకొని వెళిపోయాను అక్కడినుంచి. పెద్దత్త వచ్చి వెళ్లిందని తెలియగానే చిన్నత్త నురుగులు క్రక్కుకుంటూ వచ్చిపడింది మళ్ళీ వారానికి. "ఏమండీ మామగారూ! పెద్దవారు మీరు ఉండికూడా ఊరుకోవడం బాగులేదు. మన చేతులారా పెంచి పెద్దవాణ్ణిచేసి పరాయివాళ్లకప్పజెప్పడం ఏమంత భావ్యంగా ఉంటుంది? పెదకోడుకుగారి సంబంధం చేసుకుందామని మీకుకూడా ఉందేమో!" అని గబగబా కక్కేసింది మనస్సులోది. చిన్నత్త స్వభావం తాతకేం తెలియందికాదు.

"ఇదిగో చూడమ్మా! నువ్వెందుకింత కంగారు పడతావు! అదిగో ఎదురుగుండా ఉన్నాడు నీకు వల్లైతే అడిగెయ్య కూడదూ?" అన్నారు తాతయ్య, ఆ బాధ్యతంతా నామీద తోసి యుక్తిగా. నాకన్నా సందిగ్ధావస్థలో ఉన్నాడాయన. ఆయన గోడ మీద పిల్లి వాటంగా యిద్దరు కోడళ్ళకీ ఒకే సమాధాన మిచ్చి తప్పుకున్నాడు. వెంటనే దాడిచేసింది చిన్నత్త నామీద.

"ఏమిటోయ్ పెళ్ళికొడకా! సరోజని చేసుకుంటావు కదూ? సరోజనిని నీ కియ్యాలని నాకు, మీమామయ్యకూడా కోరికగా ఉంది. సరోజకూడా నావని చేసుకుంటానని ఎగిరి గంతేస్తూంది." అని నిలేసింది నన్ను అధికారమంతా చూపిస్తూ. "అప్పుడే ఏం తొందరొచ్చింది? నెమ్మదిగా చూసుకోవచ్చును లే" అని చెప్పి తప్పించుకున్నాను అప్పటికి.

ఆ తర్వాత కూడా నేను మామూలుగానే అలవాటు ప్రకారం యిద్దరిళ్ళకీ వెళ్ళి వస్తూండే వాణ్ణి. మా పెద్దత్త స్వరాజ్యాన్ని చేసుకుంటావని గంపెడాశతో ఎదురు చూసేది. చిన్నత్త "చేసుకోకేం చేస్తాడు?" అని ధీమాగా కనిపించేది.

ఆ వేళ స్వరాజ్యం ఒంటరిగా వచ్చింది పాఠం చెప్పమని. "రాజ్యం! నా మనస్సు చెదిరిపోతూంది పరిపరి విధాల. ఈ పూట పాఠం చెప్పలే"నన్నాను, చాలా సందేహంగా. "ఏం? ఏమిటా ధర్మ సందేహం?" అంది క్వశ్చన్‌మార్కు మొహం నాకేసి చూస్తూ.

"ఇంకా ఏం కావాలి? మీ రిద్దరూ నన్ను చిత్రవధ చేసేస్తున్నారంటే నమ్ము. నిన్ను పెళ్ళి చేసుకున్నా, సరోజని పెళ్లి చేసుకున్నా మన కుటుంబాలమధ్య అగ్నిహోత్రం బయలుదేరి కొంప అంటుకుని ఆ యింటి మీది కాకి ఈ యింటి మీద, ఈ యింటిమీది కాకి ఆ యింటిమీద వాలకుండా అయిపోతుంది. ఏం చెయ్యమంటావు?" అన్నాను.

"స్వబుద్ధి అంటూ ఏమయినా ఉంటే బాగా ఆలోచించి అలా చెయ్యడం మంచిది." అనేసి గబాగబా వెళ్ళిపోయింది అక్కడినుంచి. ఆ మాటల్లో ఎంతమనోవ్యథ మరుగుపడి ఉందో అర్థమైంది. తర్వాత వారం చిన్నత్తగారింటికెళ్లాను. సరోజ మామూలుగానే మాట్లాడేస్తూంది. "బావా నేను యమ్. యస్. సి. లో చేరనావద్దా!" అంది అర్థాంతరంగా. ఆ ప్రశ్న నాకు "బావా! నువ్వు నన్ను పెళ్ళిచేసుకుంటావా, చేసుకోవా?" అని సవాల్ చేస్తున్నట్టు అనిపించింది. కొంతమంది ఉంటారు. వాళ్లకి తాము చాలా తెలివైన వాళ్లమని గర్వం. ఆ గర్వంతో అందర్నీ డీలకొట్టాలనుకొంటారు. పాపం నాకు అలాంటి వాళ్ళని చూస్తే కోపంరాదు సరిగదా జాలివేస్తుంది. సరోజ భావం నేను గ్రహించకపోలేదు. సరోజకి చిన్నప్పటినుంచీ చదువులోకన్నా నన్ను పెళ్ళిచేసుకోవడంలోగల ఉత్సాహం అంతా నాకు తెలుసు. కాని స్వరాజ్యమంటే నాకు తెలియకుండానే చిన్నప్పటినుంచీ ఒకవిధ

పైన అనురాగం పాతుకుపోయింది హృదయంలో. అంతమాత్రాన సరోజని మరిచిపోగలనన్న ధీమాకూడా లేదు.

అది మాఘమాసం. ఆ నెలలోనే మా అమ్మమ్మ ఆబ్దీకం. దానికందరం తప్పనిసరిగా హాజరవుతాము. ఈ సారి కూడా అలాగే అందరం కలిశాము. ఇల్లంతా చాలా సందడిగా ఉంది. అందరం ఒకచోట చేరి పురాణం విప్పేశాం. అన్ని దిక్కుల నుంచీ వీచిగాలి ఆఖరికి అమాంతం నా పెళ్ళిమీదికి వీచింది. పెద్దత్త, చిన్నత్త, ఒకరితర్వాత ఒకరు మారిమారి మాట్లాడారు. మధ్య మధ్య పెద్ద మామయ్యా, చిన్నమామయ్యా కూడా మాటలు అందించారు. అసలు ఉట్టిపుణ్యానికి తాతయ్య నామీద ఈసారి వెళ్ళినప్పటినుంచీ చిర్రు బుర్రుమంటున్నాడు. ఇంక పెళ్ళి ప్రస్తావనరాగానే "ఏమిటిరా! ఇలా తప్పించు తిరుగుతూంటే ఎలా? నువ్వు స్వరాజ్యన్నా, సరోజనా... ఎవర్ని చేసుకుంటావో తేల్చిచెప్పెయ్యాలి!" అని గట్టిగా అన్నాడు.

ఏమిటో ఈ దబాయింపు! నేను వీళ్ళనే ఎందుకు చేసుకోవాలి? నాకా సమయంలో అరికాలిమంట నెత్తికొచ్చింది.

"ఇద్దర్నీ చేసుకోను!" అన్నాను కొంచెం శ్రుతి హెచ్చించి.

"మరి ఎవర్ని చేసుకుంటావ్?" అన్నాడు తాతయ్యకూడా అంతకన్నా హెచ్చు స్థాయిలోనే.

"నేను రాణి అని ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయిని తప్ప యింకెవర్నీ చేసుకోను," అని నిక్కచ్చిగా నానిర్ణయాన్ని నివేదించేశాను.

ఒక్క క్షణం యిలంతా నిశ్శబ్దం ఆవరించింది. ఎవరినోటంటా మాటలేదు. ఎదురుచూడని ఈ సమాధానం అందరి ఎదల్లోనూ ఎలా గుచ్చుకుందో గానీ, అందరూ ప్రతిమల్లా నోరు మెదపలేకపోయారు. తాతయ్య నరసింహావతారం ఎత్తబోయి తగ్గాడు.

"బాగుంది నాయనా భాగవతం! ఇదేమయినా బొమ్మలాటనుకున్నావా? కథ చదువుతున్నావా! సినిమా చూస్తున్నావా?" అన్నాడు మందలించడానికి ప్రయత్నిస్తూ.

"తాతయ్యా! ఇంక ఏమన్నా ప్రయోజనము లేదు. ఆ అమ్మాయి చాలా పేదదైనా చదువులోనూ... చక్కదనంలోనూ సాటిలేని మేటి. ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని మాట ఇచ్చేశాను. మీరు దానికి సమ్మతించకపోయినా పెళ్ళిమాత్రం ఆగదు" అన్నాను—కొంచెం పురి ఎక్కించాలని. ఆయన శతమొండి అయితే నేను సహస్రమొండిని.

"ఎక్కడ? ఈ యింట్లోనే... నేను బ్రతికుండగానే?"

"ఇక్కడ కాకపోతే ఏడు కొండలవాడి సాన్నిధ్యంలో." కొంచెం గేరగానే అన్నాను.

దీంతో తాతయ్య కోపం అవధులు దాటింది.

"కుడొచ్చి పిల్లని వెక్కిరించిందట. ఆ తండ్రి వెనక వచ్చి తొంగిచూసి ఒక చిల్లికానీ ఇవ్వకపోయినా, చిన్నప్పటినుంచీ సాకి పెద్దవాణ్ణి చేస్తే నాకే ఎసరుపెడుతున్నాడు. ఇదిగో అబ్బాయి! చేసుకుంటే స్వరాజ్యన్నో, సరోజనో చేసుకో! లేదూ? ఎవతెనో లేవదీసుకొస్తానంటే మాత్రం ఆ రోజుతోటే నీకు నాకు సరి. నువ్వు నాకు మనుమడివి కావు, నేను నీకు తాతనూ గాను. నా కూతురితోటే మనుమలుకూడా లేరనుకుంటాను," అరిచాడు ఆవేశంతో. తర్వాత చాలా వాగ్వాదం జరిగింది.

ఇలా జరుగుతుందని ఎవరూ అనుకొనివుండరు. దాంతో ఇంట్లో కల్లోలం బయలుదేరింది. నన్నందరూ అపార్థం చేసుకున్నారే కాని నా స్థితినిగురించి చింతించే దిక్కులేదు. ఆ యింట్లో ఎవరూకూడా యింక నన్నిలాంటి ప్రశ్నలూ వెయ్యలేదు. కారణాలు అంతకన్నా కనుక్కోలేదు. నన్ను దారికితెచ్చి సమాధానపరుద్దామన్న ఆలోచన వాళ్ళకి తట్టలేదు.

ఆరోజే అందరం రైలెక్కాం. ఎవరి గూటికి వాళ్ళం చేరుకున్నాం. నేనుమాత్రం మామూలుగానే ఉన్నాను. యథాప్రకారంగా ఆదివారం వచ్చింది. మా తాతగారి ఇంట్లో లేవదీసిన తుఫాను తాలూకు చిహ్నాలు ఎలాఉన్నాయో చూద్దామని మొదట చిన్నమామయ్యగారింటికి వెళ్ళాను. అంతా నేను ఊహించినట్టే తూచతప్పకుండా జరిగింది. సరోజ చురచురా చూస్తూ ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయింది. చిన్నమామయ్య పేపరు చదువుకుంటూ కూర్చున్నాడు, సోఫాలో నారాకని గమనించనట్లు. పిల్లలుకూడా అంతంత దూరంలోనే ఉన్నారు. వాళ్ళనిచూస్తే నాకెందుకో చాలా తమాషా అనిపించింది. నిన్నటివరకు నేను నెత్తిమీద దేవతని, ఈ వేళ కృతఘ్నుణ్ణి. తిన్నగా వరండాలో కెళ్ళాను. చిన్నత్త చీరలు మడతలుపెట్టుకుంటూంది. మొదట నన్ను చూసి నిలువునా నిర్ఘాంతపోయింది. ఇంత తుఫాను లేవదీసి యింత నిశ్చింతగా వస్తానని ఆవిడ అనుకొనిఉండదు. వెంటనే తమాయించుకుని "నీ తిరుపతి ప్రయాణమెప్పుడయ్యా?" అంది వేళాకోళంగా హృదయంలోని వేడి నిట్టూర్పుల ఆవిరంతా నా మొహాన్న విసురుస్తూ. ఇంకా నయం నా మొహం మీద నిప్పులే చెరుగుతుందనుకున్నాను.

"నేనుకూడా దానికోసరమే ఎదురు చూస్తున్నానత్తా!" అన్నాను మండే మంటలో ఆజ్యంపోసి. అన్నీ అలాంటి డొంకతిరుగుడు సమాధానాలు చెప్పేసి-బయలుదేరి వీధిగుమ్మంలోకి రాగానే సరోజ ఎదురైంది.

"నామీద కోపంవచ్చిందా సరోజా!" అని నేనే అడిగాను. అడగాలనే అడిగాను.

"మా కోపతాపాలతో నీకేంపని బావా! అయినా నీమీద కోపగించడానికి మేమెవరం చెప్పూ?" అంది చాలా బాధగా.

"నువ్వు! నువ్వు నా చిన్న మేనమామ కూతురివి ఔనో కాదోగానీ, నేను మాత్రం అప్పటి మేనత్తకొడుకునే నీకు!" అన్నాను గోముగా, అందరి హృదయాల్నీ యథాస్థానంలోకి తేవాలని.

"అందుకేగా మా నుంచి వేరయిపోతున్నావ్?" అనేసింది ఆ వేదనంతా అణుచుకోలేక.

"కాదు సరోజా! ఏం చెయ్యమంటావో చెప్పు. నేను నిన్ను కాదని స్వరాజ్యాన్ని చేసుకుంటే నీకు కోపంవచ్చినా సబబు. నేను నిన్నూ కాదనలేను, రాజ్యాన్నీ విడిచిపెట్టలేను. నువ్వే నా స్థానంలో ఉంటే ఏం చేసేదానివో చెప్పూ!" అన్నాను, వాళ్ళ ప్రశ్నకి జవాబు వాళ్ళచేతే చెప్పిస్తే యింక పేచీఉండదని.

"ఔను బావా! నువ్వు చాలా తెలివైనవాడివి నిజంగా బావా అంతే అనిపించింది. సమస్య తీరిపోయింది" అని నవ్వుకుంటూ వెళ్ళిపోయింది వెర్రిపిల్ల. తనని చేసుకోలేదన్న విచారంలేదు సరిగదా, రాజ్యాన్నికూడా చేసుకోవడంలేదని ఆ సంతోషమంతాను. ఏమైనా నన్ను రక్షించింది. చిన్నత్తయితే మొదట చేటచెరిగినట్లు చెరిగేస్తుందనే అనుకున్నాగానీ, వాళ్ళ మనస్తత్వం బాగా తెలిసివచ్చింది.

(54-వ పేజీ చూడండి)




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట. మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

# ★ చేపట్టిన స్వరాజ్యం ★

(35-వ పేజీ తరువాయి)

తల తిప్పకుండా ఆలోచిస్తూనే నడుస్తూ పెద్ద మామయ్యగారి గడప ఎక్కాను. అప్పటికి ఆ యింట్లో స్వరాజ్యం ఒక్కర్తే ఉంది. లోపలి కెళ్ళి—"స్వరాజ్యం! అత్తేదీ?" అన్నాను సహజ ధోరణిలోనే.

"వాళ్ళందరూ పెళ్ళి కెళ్ళారు. కూర్చో, వచ్చే వేళ అయింది" అని కుర్చీ తెచ్చి వేసింది. సహజంగా అన్నా ఆ మాటల్లో ఎంత విషాదమో దాగివున్నది. ఎందుకో నా మనస్సంతా ఒక్కసారి చెయ్యిపెట్టి కలికినటయింది.

"పరీక్షలు బాగా వ్రాశావా? క్లాసు వస్తుందా?" అని పలకరించాను.

"రాతలు ఎలా ఉన్నా అదృష్టం ఉండాలి కదూ!" అంది లేని చిరునవ్వు తెచ్చుకుంటూ.

"నేనుకూడా పరీక్షలో చిక్కుకున్నాను మళ్ళీ..." అన్నాను ఏలాగైనా రాజ్యాన్ని కవ్వించాలని.

"మళ్ళీ ఏం పరీక్షలు?" అంది అమాయకంగా.

"జీవిత పరీక్ష! నేనేం తప్పు చేశాను రాజ్యం! నేను మనసారా ప్రేమించిన వ్యక్తిని పెళ్ళిచేసుకుంటున్నాను. అంతేగా. ఆ మాత్రానికే కుటుంబంతో తెగతెంపులు అవుతాయని కలలో కూడా అనుకోలేదు" అని ఆరంభించాను.

"అందరూ కోరిన వ్యక్తినే చేసుకోగలిగితే అదృష్టమే కదూ!" అంది మనస్సులోని బాధనంతటిని ఒక్కసారి వెళ్ళగ్రక్కుతూ. ఎంత వ్యంగ్యంగా మాట్లాడింది అనిపించింది.

"చేసుకోలేకపోవడం అనేది దురదృష్టం కాదు. శుద్ధ తెలివితక్కువ. ఎన్ని ఆటంకాలు కలిగినా మన నిత్యజీవితానికి కావలసిన ప్రేమలు ప్రధానంగానీ ప్రపంచం కోసరం బలిఅయిపోతామా?"

"మనసుఖమే ప్రధానంగా చూచుకుంటే అంతే. కాని మనిషి ఎప్పుడూ సంఘజీవి. సంఘాన్ని, కుటుంబాన్ని, గౌరవ మర్యాదల్ని కాదని సుఖపడదామనుకోవడం ఉత్త భ్రమ. ఎందుకు చెపుతున్నానంటే...మా లెక్చరర్ ఒకాయనున్నాడు. ఆయన శుద్ధ వైదిక కుటుంబంలో పుట్టాడు. నిజంగా మనం ఆయనలాంటి మహాత్ముణ్ణి, ఉత్తముణ్ణి, సంస్కర్తని చూసి ఉండం. అచ్చ తెనుగులో చెప్పాలంటే ఒక మాలమ్మాయిని, చదువుకొని ఉద్యోగం చేస్తూన్న అమ్మాయిని పెళ్ళిచేసుకున్నాడు. దానితో వాళ్ళ కుటుంబమంత పూర్తిగా కూలిపోయింది. ఆడపిల్లలకి పెళ్ళిలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. తల్లి మరణకాలంలో మంచినీళ్ళుపోసే దిక్కు లేక ఎక్కడో కళ్ళు మూసింది. ప్రేమని త్యాగంచేసి కన్నతల్లి ఋణం తీర్చుకోవడం గొప్పదా! ప్రేమించిన వ్యక్తిని పెళ్ళాడి జీవితాన్ని సుఖదాయకం చేసుకోవడం గొప్పదా? మొగవాళ్ళకున్న తెగింపు ఆడవాళ్ళకుండదు. ఇంతవరకూ కోరిన వ్యక్తుల్ని చేసుకొని సుఖపడుతూన్న స్త్రీలెంతమంది ఉన్నారంటావ్?" అని ఒక ఉపన్యాసం దంచేసింది.

"ఏమంటాను? మీరంతా త్యాగమూర్తులంటాను," అన్నాను కొంటెగా.

"ఏమో అవన్నీ మాకేం తెలియవు. చదువుకున్నవాడివి, తెలివైనవాడివి. ఏవేవో నాకు తోచినట్లు అనేశాను. నీ హృదయాన్ని గాయపరిస్తే క్షమించు!" అది ఎప్పుడు మితంగా మాట్లాడే స్వరాజ్యం ఆ వేళ అలా ఉపన్యాసధోరణిలో మాట్లాడగానే నాలో ఏదో అనుకోని చైతన్యం కలిగింది. ఇటాంటి స్వరాజ్యాన్ని కాల తిన్నుకుంటున్నానా అనిపించింది. అంతా నాకు చిత్రంగా ఉంది. నా ఆలోచనలని అధిగమించి అవలిఒడ్డుకి చేరుకోలేక పోతున్నాను. నా భవిష్యత్తు పెద్ద ప్రశ్నారూపంతో నిల్చుంది నాముందు.

"నా హృదయం నీకు తెలియందికాదు రాజ్యం. మీయిద్దరిలో ఏ ఒకర్ని చేసుకొని మాత్రం నేనుపొందే సుఖమేమిటి? కుటుంబానికిచ్చే గౌరవ మేమిటి? చెప్పు!" అన్నాను.

"అందుకేగా, తెలివిగా తప్పుకున్నా ననుకుంటున్నావు. పూజనీయు లయిన తాతగార్ని ధిక్కరించి...నీమీద ఆశలు పెట్టుకున్న కుటుంబాల్ని కాళ్ళదన్నావు చిన్న రోజుల్లో తాతగారి హృదయంలో చిచ్చుపెట్టి, ఆత్మశాంతి లేకుండా చేశావు. ఆ కారణంగా రెండు కుటుంబాలూ ఎలా కుమిలిపోతున్నారో తెలుసా?" అంది బొంగురుపోయిన కంఠంతో. ఆ వేళ నన్ను బాగా కడిగేసింది రాజ్యం.



మమత

—చిత్రం: శ్రీమతి సామవేదం మీరా]

"నేనేం చెయ్యాలో చెప్పు. నువ్వు చెప్పినట్లు చేస్తాను," అన్నాను హృదయపూర్వకంగానే.

"నిజంగానా...... నేను చెప్పినట్లు చేస్తావా?" అంది.

"తప్పకుండా ముమ్మాటికీ!"

"అయితే...సరోజని పెళ్లి చేసుకో".

నేను ఒక్కసారి అదిరి పడ్డాను. ఆమె అలా అంటుందని నేను ఎన్నడూ అనుకోలేదు. ఒక్క దెబ్బతో నా ఆట కట్టేసింది. "రాజ్యం!" అన్నా అనుకోకుండానే.

"ఔను! నిజంగానే."

"నన్ను పరీక్ష చేస్తున్నావా రాజ్యం?"

"లేదు. హృదయపూర్వకంగా చెబుతున్నాను బావా! నువ్వు తప్పకుండా సరోజని పెళ్ళిచేసుకో!"

"క్షమించు రాజ్యం! చేసుకుంటే నేను నిన్నే చేసుకుంటాను." అని గట్టిగా చెయ్యి పట్టుకున్నాను.

"నన్ను పరిహాసం చేస్తున్నావా?" అని కళ్ళల్లోకి చూసింది.

"లేదు రాజ్యం! మనస్ఫూర్తిగా చెబుతున్నాను. మనిషికి కావలసింది మంచితనం, త్యాగం, ఓర్పు, సహనం, ప్రేమ, కరుణ, క్షమ, గౌరవం, కుటుంబ మర్యాద. అవన్నీ నీలో మూర్తీభవించి ఉన్నాయి. నీ త్యాగం, నీ విశాలహృదయం నన్నీవేళ పక్షురవళిం చేసేశాయి."

మాట మధ్యలోనే అందుకుంది. "అయితే పాపం మన్మథ రాణీగతి? నమ్మించి..." మాటలు తడబడుతున్నాయి. నాకు నవ్వు ఆగలేదు.

"రాణీ లేదూ, రంభయూ లేదు. అదంతా కల్పన తప్ప. అదెవరో నేనెవర్నో. ఆ హృదయ రాణివి నువ్వే రాజ్యం! మీ యిదరిలో ఎవర్ని చేసుకోవాలో తోచక ఆడిన నాటకం యిసంతేను. ఇంతకీ నేనంటే నీ కిష్టమేనా?..." అన్నా నాలిక కరుచుకుంటూ.

"సందేహంగా ఉందా? ఇంకా ఏమైనా పరీక్షలు తరువాయి ఉన్నాయా?" అంది నా చెయ్యి గిల్లుతూ. ఇంతలోకే వెనకాల నుంచి నవ్వులు వినబడి తిరిగిచూస్తే ఎంతసేపయిందో మామయ్య, అత్త నిలబడి ఉన్నారు. మే మిద్దరం ఒకళ్ళ మొహాలు ఒకళ్లం చూసుకుంటూ నిలబడిపోయాం ప్రతిమల్లాగ.

మర్నాడే తాతయ్యవచ్చి ముహూర్తం పెట్టించేశాడు. పెళ్ళి కందరూ వచ్చారు. పెళ్ళి పందిట్లో ఏ మూలనుంచి ఎవరి నోట విన్నా, నేను "చేపట్టిన స్వరాజ్యాన్ని" గురించే కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. నా ప్రక్కన కూర్చున్న రాజ్యం తలలోని మల్లెపూలుకూడా ఆ కథవిని పకాపకా నవ్వుకున్నట్టు వికసించాయి. ★

# ★ జీవన లీల ★

(19 వ పేజీ తరువాయి)

మొక్కలను కుసుమ ఇవాళకూడా అలాగే త్రొక్కుతూ నుంచుని ఉంది. ముళ్లు గుచ్చుకుంటాయన్న భయమైనా లేదల్లే ఉంది కుసుమకి.

"ఇవాళకూడా మొక్కల్ని మట్టగించావా? అప్పుడెంత కష్టపడి వాటిని బ్రతికించాననుకున్నావ్?"

"బుద్ధిపూర్వకంగానే వీటిని త్రొక్కేశాను చినబాబూ! మొక్కలమీద ఇంత మమకారం దేనికి? పనిఉంది, వచ్చిపిలవద్దూ మరి? — కోపం రాలేదుకదా?"

"ఏమి టాపని?"

"తాళ్ళ చెరువుదగిరికి రండి ఒకసారి. చెపుతాను"

శశి తాళ్ల చెరువుదగ్గిరికి వెళ్లాడు. కొంకర్లుపోతున్న చలికి తాటిచెట్లుకూడా గజగజ వణికిపోతున్నట్లున్నాయి. చెరువుకి ఉత్తరపువైపున తాటిచెట్టొకటి పడిపోయిఉంది. శశిని కుసుమ అక్కడికి తీసుకువెళ్లింది. తాను ఆ తాటిబొందుమీద చతికిలపడి కూచుని, "కూచోండి చినబాబూ! చాలాసేపు పడుతుంది. ఎన్నోవిషయాలు మాట్లాడాలి" అన్నది.

శశి ఏం మాట్లాడలేదు. కుసుమకి చాలాయెడంగా కూర్చున్నాడు. కుసుమ మొదట్లో కొంచెం తెలబోయినట్లుంది, కాని తర్వాత హఠాత్తుగా సిగ్గుతో ఆమెముఖం ఎర్రబడిపోయింది. బిందు సంగతులు అడిగి తెలుసుకోటానికి కుసుమ శశిని ఇక్కడికి తీసుకువచ్చింది. రహస్యంగా శశిని ఇక్కడికి పిలుచుకునివస్తే — అదిఎంత వరకు తనంతట తానే కోరితెచ్చుకునే అభిసారికలా ప్రవర్తించినట్లవుతుందో? — మొదట్లో ఆ కుతూహలంలో ఆమెకి తోచలేదు.

తర్వాత కుసుమ బిందు సంగతులడిగి శశిని తెల్లబోయేట్లు చేసింది. ఖయాలీయేం తక్కువలేదు కుసుమకి. బిందుసంగతి తెలుసుకోవటానికింత హంగామా? ఆసంగతి అతడు కావాలనుకుంటే ఎక్కడైనా చెప్పగలడు.

"ఆమె సంగతి తెలుసుకుని ఏంచేస్తావ్ నువ్వు కుసుమా?"

"ఏమిటి చెప్పరా దాదు?" అనిఆశ్చర్యపోతూ అడిగిందికుసుమ. శశి రహస్యాలను తనకి చెప్పకుండా ఉండటంలాంటి అవిశ్వాసం మరొకటి ఉండబోదని ఆమె ఉక్రోషం! శశి జీవితంలో మొదటిసారిగా ఇవాళే ఆశ్చర్యకరమైన కుసుమ స్వభావాన్ని కనిపెట్టి నిర్విణ్ణుడై పోయాడు. కుసుమలో ఓ రకమైన పసితనం ఉంది. మతి పసితనం కంటె కూడా అమాయకమైన పసితనం అది. ప్రపంచాన్ని చూస్తున్న కొద్దీ ఆమె మనస్సు వికసిస్తున్నా — ఈ పసితనం కూడా ఆ ప్రక్కనే మణిగి ఉంది. ప్రపంచాన్ని మరిచిపోయినప్పుడు — జీవితంలోని బాధ్యత, క్లిష్టత తన దరికి రానప్పుడు ఆమెలోని ఈ విస్మయకరమైన స్వభావం కంటపడుతుంది. ఇన్నాళ్ళూ తాను కుసుమలో గమనిస్తూ వచ్చిన వెర్రిబాగులతనం, — ఆమెలోని శాంతం, సహనం, గంభీరతలతో ఎన్నడూ పొత్తుకలియనిది — అదంతా మరీ చిన్న నాటి కుసుమ కిరికిందికి వస్తుంది. ఈ నాడు పరిణత మయిన కుసుమమనోదేహాలలో ఒకప్పుడలాంటివి ఉండేవని ఊహించటమే కష్టం.

బిందు సంగతులు అన్నీ ఒక్కొక్కటే చెప్పాడు శశి. చెపుతూ చెపుతూ అతను మధ్యమధ్య పరధ్యానంలో పడుతూండేవాడు. కుసుమ ఇవాళెంత విచిత్ర వ్యక్తిలా ఉంది అతడికి. కుసుమ అప్పుడు మిట్టమధ్యాహ్నవేళ తన గది చూడటానికి వచ్చినప్పుడు అతడికి మొదట్లో — ఈ అసంబద్ధమైన ఈ కుసుమ ప్రవర్తనంతా ప్రౌఢయువతులు తనను మోహపెట్టేందుకు సాగించే ప్రణయ కలాపంలాంటిదే అని తోచింది. చాలా విలువయినది అనుకొనే తన మనస్సు గడ్డి గవ్వకింద చెల్లు అయిపోయిందే అని ఆరోజున అతడికి విచారం వేసింది. శశి కిప్పుడు సంతృప్తి కలిగింది. ఒక వేళ అదేకనుక అయితే — కుసుమతో ఎన్నాళ్లనుంచో అతడికి పరిచయం ఉంది — అలాంటప్పుడు కుసుమ ఏమికాంక్షిస్తున్నదీ ఒక నాడైనా శశికి తట్టలేదూ? ఒక స్త్రీ తనని వలలో వేసుకోవాలని చూస్తున్నది అన్న సంగతి గ్రహించటానికి ఏడేళ్ళు పడుతుందా ఎవరికైనా? ఈ కుసుమ హృదయంలో ఉన్న 'పసిపిల్ల అయిన కుసుమ' ఊరికే శశితో ఆడుకుంటోంది! శశి ఆమెని అర్థం చేసుకోలేదు. అంచేత కుసుమకి ఇన్నేళ్ళొచ్చినా ఆ పసితనం పోలేదేమో అనుకునేవాడు శశి.

ఆరోజున శశి తాళ్ల చెరువునుంచి తేలికపడ్డ మనస్సుతో తిరిగి వచ్చాడు. ★

[ఇంకా ఉంది]